

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

10 అక్టోబర్ 2025 పేజీలు : 08


## నేడు నెల్లూరుకు సీఎం చంద్రబాబు

- వెంకటాచలం పర్యటన అనంతరం.. మైపాడు గేట్ సెంటర్‌లోని స్మార్ట్ స్ట్రీట్‌ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- సీఎం పర్యటన ఖరారు కావడంతో విజయవాడ నుంచి హుటాహుటిన నెల్లూరుకు వచ్చిన మంత్రి నారాయణ
- స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను కలెక్టర్, ఎస్పీ, కమిషనర్, మెప్మా పీడీలతో కలిసి అర్ధరాత్రి పరిశీలించిన మంత్రి నారాయణ



02

## ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు



- పోర్టు ఆధారిత పరిశ్రమలతో
- ఉపాధి, ఉద్యోగావకాశాలు
- వేగవంతంగా భూసేకరణ
- 515 ఎకరాలకు అవార్డు పాస్
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం తెలిపారు.

02

### మాజీ ఉప రాష్ట్రపతిని కలిసిన

## బీజేపీ నాయకులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని వెంకటాచలంలోని ఆయన స్వగృహంలో బీజేపీ నాయకులు భరత్ కుమార్‌యాదవ్, గుత్తా అశోక్‌నాయుడు, జలదంకి ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు యాదవ్, రాష్ట్ర జిల్లా బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.



## సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

### జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల



వివరాలు 2లో




# సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అజితా వెజెండ్ల పూర్తిస్థాయి బందోబస్తును మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరిస్తూ బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులకు పకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మరియు పూర్తి అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రూట్ బందోబస్తు, రూఫ్ టాప్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. అదేవిధంగా అతిథులు, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అప్రమత్తంగా ఉండి బందోబస్తు విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రధాన కోడళ్ళల్లో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చేసుకోవాలని, వివిఐపి కాన్వాయ్, కంటిన్జెంట్ ప్లాన్‌తో పాటు బందోబస్తు కూర్పు చేయాలన్నారు. కల్వర్ట్ చెకింగ్, బాంబ్, డాగ్స్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్ఓపి కూంబింగ్‌లు క్షుణ్ణంగా నిర్వహించాలని వివిఐపి వెళ్లే మార్గంలో వ్యతిరేక దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ మ్యానుఫ్యాక్‌ను గమనిస్తూ ఉండాలని అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని డీ బ్రీఫింగ్ అయ్యేంతవరకు విధులలోనే ఉండాలని ప్రాపర్ యూనిఫామ్, ఖచ్చితంగా ఐడి కార్డులు ధరించాలని, ప్రతి ఒక్కరూ తప్పక రైన్ కోట్లు తెచ్చుకోవాలని వివరించారు. అందరూ సమయపాలన పాటిస్తూ డ్యూటీ పాస్పోర్టులలో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలలో వారు తప్పక హాజరు కావాలని, విధి నిర్వహణలో డ్యూటీ పాయింట్ వదిలి వెళ్ళరాదని ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సమస్యని వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్ని ప్రదేశాలను మున్సిపల్ శాఖ మంత్రివర్యులు మరియు కలెక్టర్‌తో కలిసి సందర్శించిన తదుపరి పూర్తిస్థాయి ట్రైలర్ నిర్వహించారు. బ్రీఫింగ్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, ఎస్బిఐ, నెల్లూరు రూరల్, కావలి, కందుకూరు, ఆత్మకూరు, డిటిసి, మహిళా స్టేషన్, ఏఆర్ డిఎస్‌పిలు, ఇన్స్పెక్టర్లు, ట్రాఫిక్, ఆర్ఐలు పాల్గొన్నారు.

# నేడు నెల్లూరుకు సీఎం చంద్రబాబు



- వెంకటాచలం పర్యటన అనంతరం.. మైపాడు గేట్ సెంటర్‌లోని స్మార్ట్ స్ట్రీట్‌ను ప్రారంభించనున్న సీఎం
- సీఎం పర్యటన ఖరారు కావడంతో విజయవాడ నుంచి నెల్లూరుకు వచ్చిన మంత్రి నారాయణ
- స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను కలెక్టర్, ఎస్పీ, కమిషనర్, మెప్మా పీడీలతో కలిసి అర్ధరాత్రి పరిశీలించిన మంత్రి నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం నెల్లూరు జిల్లా పర్యటనకు వస్తున్నట్లు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సీఎం పర్యటన ఖరారు కావడంతో మంత్రి నారాయణ విజయవాడ నుంచి హుటాహుటిన బుధవారం రాత్రి నెల్లూరు చేరుకొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, కమిషనర్, మెప్మా పీడీలతో కలిసి మైపాడు గేట్ సెంటర్ వద్ద ఉన్న స్మార్ట్ స్ట్రీట్ కంటైనర్ దుకాణాలను మంత్రి నారాయణ పరిశీలించారు. మహిళవ్యాపారులు, టీడీపీ నేతలు, అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పి అజితా వేజెండ్ల, కమిషనర్ నందన్‌లకు మంత్రి పలు సూచనలు జారీ చేశారు. గురువారం సాయంత్రంలోపు సర్వం సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలోని విస్వసముద్ర బయోఇథనాల్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రానున్నట్లు తెలిపారు. అనంతరం పొదుపు మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో నెల్లూరులో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ దుకాణాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్‌లో 8.4 కోట్లతో 200 షాపులను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. తొలి విడతలో 30 కంటైనర్లలో 120 షాపులు సిద్ధమైనట్లు మంత్రి చెప్పారు. 120 మంది మహిళా వ్యాపారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్డీఓ అనూష, రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అనురాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, టీడీపీ రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా, కార్పొరేషన్ అధికారులు, నేతలు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ మరమ్మత్తులు చేయాలని..

# ఇంటింటికి కరపత్రాల పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని బుజబుజ నెల్లూరు వద్ద ఉన్న వాటర్ ప్లాంట్ మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని డిమాండ్ చేస్తూ సీపీఎం 25వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరులోని ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెంచల నరసయ్య వారు మాట్లాడుతూ.. బుజబుజ నెల్లూరులో దాదాపు 20 వేల మంది ప్రజలు నివాసం ఉంటున్నారు. అందరూ పేదవారు. భారత ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ న్యూఢిల్లీ వారు, వార్ ప్రాజెక్టులో భాగంగా 2009వ సంవత్సరంలో నాలుగు కోట్లు ఖర్చుపెట్టి దేశంలోనే అతిపెద్ద రెండో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేసింది. అనంతరం ఈ వాటర్ ప్లాంట్‌ను నగరపాలక సంస్థ ఆధీనంలోకి వచ్చింది. ప్లాంట్‌లోని మిషనరీ చిన్నచిన్న మరమ్మత్తులకు నోచుకోక క్రమేనా తుప్పు పట్టిపోయింది. కేవలం 14 లక్షలు రూపాయలు ఖర్చు పెడితే ఈ వాటర్ ప్లాంట్ ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. అది కూడా చేయకుండా బకాయిలు ఉన్నాయనే నెపంతో వాటర్ ప్లాంట్‌ను మూత వేశారు. ఫలితంగా ఇక్కడ ప్రజలు ఒక్కో కుటుంబం రూ.1000 నుండి 1200 ఖర్చు చేయాల్సిన వస్తోందన్నారు. సమగ్ర నీటి పథకం కింద బుజబుజ నెల్లూరులో రిజర్వాయర్ ద్వారా నిత్యం మంచినీరు జరుగుతుందని చెబుతున్నారు. కానీ ఆ నీరు వాడుకునే దానికి తప్ప మంచినీరు తాగేదానికి ఉపయోగపడటం లేదు. ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్‌ను వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పెంచల నరసయ్య, ఎస్కే ఖలీల్, నాగేశ్వర్ రెడ్డి, మాలకొండయ్య, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి, తిరుపాలు, వెంకయ్య, ఓబుల్రెడ్డి, శ్రీనివాసులు, నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం పర్యటన వివరాలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సీఎం నెల్లూరు చేరుకోనున్నారు. నెల్లూరు అర్బన్‌లోని మైపాడు గేట్ వద్ద చిరు వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం ప్రారంభించనున్నారు. 30 కంటైనర్లతో సిద్ధం చేసిన 120 షాప్‌లను పరిశీలించనున్నారు. అనంతరం వెంకటాచలం మండలం, ఈదగాలి గ్రామానికి చేరుకుని అక్కడ నంద గోకులం లైఫ్ స్కూల్‌ను సందర్శించి అక్కడి విద్యార్థులతో సీఎం మాట్లాడనున్నారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టులు, ఈదగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు సీఎం విజయవాడ చేరుకోనున్నారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా కరేడు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో కరేడు గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయని, ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మొత్తం 4800 ఎకరాల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 515 ఎకరాలకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణకు ప్రభుత్వానికి సహకరిస్తూ మన ప్రాంతాల అభివృద్ధికి ముందుకొస్తున్న రైతులకు కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగా వేలాది ఉపాధి, ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం కరేడుకు మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది.

**భూములు కోల్పోయిన వారికి భరోసా..**

పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తికరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది. గతంలో 397 ఎకరాలకు అవార్డు పాస్ చేయగా, తాజాగా మరో 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు అవార్డు పాస్ చేసినట్లు చెప్పారు. మొత్తం 515 ఎకరాలకు అవార్టు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు.

**మన గ్రామాల సమగ్ర అభివృద్ధి..**

ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. కరేడు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృద్ధికి కృషిచేస్తోందని కలెక్టర్ అన్నారు.

# పశువుల గర్భకోశ పరీక్షలు, ఆరోగ్య శిబిరం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కొత్త వెల్లంటి పశు వైద్య కేంద్రం పరిధిలోని కందమూరు గ్రామంలో గురువారం పశువులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా ఉచిత గర్భకోశ పరీక్షలు, ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువులకు సాధారణంగా వచ్చే రీఫిట్ బ్లీడింగ్ సమస్యకు, ఎదకు వచ్చిన పశువులను గురించి వాటికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఎదకు వచ్చిన పశువులను గురించి కృత్రిమ గర్భాధారణ చేయడం జరిగింది. సాధారణ ఆరోగ్య సమస్యలకు, పొదుగు వాపు వ్యాధి పశువులకు వైద్యం చేయడం జరిగింది. అనంతరం దూడలకు పెద్ద పశువులకు నట్టల నివారణ ముందును తాగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి పాడి రైతులకు ఉచితంగా మినరల్ మిక్షర్‌ను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 53 పశువులకు దూడల కు మేకలకు సాధారణ వైద్యం అందించడం జరిగింది. అలాగే 92 పశు వులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చెరుకూరు అరుణమ్మ, నెల్లూరు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ నాగమణి, నెల్లూరు పాలి క్లినిక్ ఉపసంచాలకులు డాక్టర్ సోమయ్య, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ



కార్యనిర్వహణాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, పొదలకూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ ఉపసంచాలకులు డాక్టర్ అరుణమ్మ, ఆమంచర్ల, తాటి పర్తి, కొత్త వెల్లంటి పశు వైద్యాధికారులు గంగాధర్, శివతేజ రెడ్డి, డాక్టర్ కే.హరిబాబు, పశు వైద్య సిబ్బంది చిరంజీవి, ఓబయ్య, రఫీ, శ్రీకాంత్, నటరాజ్, మనోజ్, గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిస్కారం కొరకు 13, 14 తేదీలో వీఆర్‌ఏలు ధర్నా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 13 14 తేదీలలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తాము తలపెట్టే నిరాహార దీక్షల గురించి అనంతరం విజయవాడలో 15వ తేదీ చేపట్టే ఆందోళన కార్యక్ర మం గురించి మండలంలోని వీఆర్‌ఏలు గురువారం డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. 13 14 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ఆయా తాసి ల్దార్ కార్యాలయాల ముందు దీక్షలు చేపడతామని అనంతరం విజయ వాడలోని అలంకార్ సెంటర్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్‌ఏలు ధర్నా చేపడతామని వినతిపత్రంలో తెలియజేశారు అనంతరం గ్రామ సహాయకు లకు వెంటనే పే స్కేల్ ఇవ్వాలని అర్హత ఉన్న వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని రికార్డ్ అసిస్టెంట్ వాచ్మెన్ అటెండర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని ఏండ్ల తరబడి నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్‌ఏలుగా నియమించాలని అటెండర్ నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20శాతం నుండి 70శాతం వరకు పెంచాలని అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని మహిళ వీఆర్‌ఏలకు జీతంతో కూడిన 150 రోజులు పసుతి సెలవులు రెండు కాన్పులకు వర్తింపజేయాలని న్యాయమైన వీఆర్‌ఏల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిష్కరించే దిశగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, దుర్గయ్య, వెంగయ్య, పిచ్చయ్య, షేక్ హజరత్, హుస్సేన్ బాష, ప్రకాశం, శేషయ్య, శ్రీనివాసులు, అరబ్బు తదితరులు పాల్గొన్నారు.

# శిశుగృహను, బాలసదనంను సందర్శించిన కమిటీ సభ్యులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని శిశు గృహ, బాలసదనంను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లు (సీసీఎల్ఎస్)లో పిల్లలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భద్రత, ఆహారం, విద్య, ఆరోగ్య పరిరక్షణ, ఇతర స్థితిగతులను పరిశీలించడానికి జిల్లా స్థాయి పరిశీలన కమిటీ (డిస్ట్రిక్ట్ లేవాలిన్స్ పెక్షన్ కమిటీ) ద్వారా విస్తృత ఇన్స్పెక్షన్లు నిర్వహించారు. జిల్లా స్త్రీ, శిశు సాధికారత అధికారిని బి.హేన సుజున్ ఆదేశాలు ప్రకారం జిల్లాలో ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు గురువారం శిశు గృహను, బాలసదనంను సందర్శించి, అక్కడి పిల్లల సంక్షేమానికి సంబంధించిన అంశాలను సమీక్షించి, తగిన సూచనలు చేశారు. కమిటీ ఇచ్చిన రిమార్కుల ప్రకారం, సంబంధిత సంస్థల యాజమాన్యాలను తమ సీసీఐలలో ఉన్న లోపాలను వెంటనే సరి చేసుకోవాలని, పిల్లలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలనీ సూచించారు. ముఖ్యమంత్రి దృష్టిలో పిల్లల భవిష్యత్తు అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆశ్రమం, శిశు గృహం, మరియు చైల్డ్ కేర్ హోమ్‌లో పారదర్శకత, శుభ్రమైన వాతావరణం, సమగ్ర శిశు సంరక్షణ వ్యవస్థలు



ఉండేలా చర్యలు తీసుకుంటోంది. జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, రిమార్క్‌ల అమలుపై సమీక్ష నిర్వహించనున్నారు. పిల్లల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ వస్త్యల్య కోఆర్డినేటర్ వీబీ అనురాధ, జిల్లా ప్రొబేషన్ అధికారి హెచ్.ఫరూక్ బాషా, జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్, ప్రొటెక్షన్ అధికారి ఎస్.సుమలత, హెూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నెల్లూరు అర్బన్, రూరల్ పరిధిలో గల సౌత్ మోపూరు సెక్టారులోని సౌత్ మోపూరు గ్రామంలో 6వ అంగన్వాడీ కేంద్రం నందు నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవీ రమణమ్మ, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నెల్లూరు సడీపీఓ టి.అరుణ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా కొంతమంది గర్భవతులను, బాలింతలను, పిల్లలను, తల్లులను సమావేశపరచి చక్కెర, నూనె వినియోగం తగ్గించి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం, బాల్యం, రక్షణ, విద్యతోపాటు సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ ద్వారా చిన్నపిల్లలకు అందిస్తున్న సుస్థిర పోషకాహారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ మోపూరు గ్రామ నాయకులు నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ రాపూరు చంద్రశేఖర్, గ్రామ ఉపసర్పంచ్ చల్లా నరసయ్య కనుపూరు కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లూరు రామయ్య గ్రామ టిడిపి అధ్యక్షుడు అన్నం సుధాకర్ గౌడ్ గ్రామ నాయకులు పముజుల గోపాలయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు జగదీశ్, నరసరాజు, అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఎంపికలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం వింజమూరు మండల స్థాయి క్రీడా ఎంపి కలను మండల విద్యాశాఖ అధికారులు ఒకటి, రెండు పోలుబోయిన రమేష్ మధుసూదన్‌రెడ్డిలు లాంఛనంగా వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడా ఎంపికలు ఈరోజు రేపు బాల బాలికలకు అండర్-14, 17 వాలీబాల్, కబడ్డీ కోకో, చెస్ యోగ, షటిల్ బ్యాడ్మిం టన్, అథ్లెటిక్ పోటీలు జరుగును. మండల స్థాయిలో ఎంపిక అయిన క్రీడాకారులు కావలి డివిజన్ స్థాయిలో ఎంపికలలో పాల్గొంటారు. ఈ క్రీడా ఎంపికలలో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యా ర్థిని, విద్యార్థులు 250 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు అయినటువంటి ఎన్.ప్రభాకర్ రెడ్డి, వెలుగోటి కృష్ణ, ఎం.తిరుపాల్రెడ్డి, ఆర్.అంజయ్య, ఆర్.రజనీ విలాసిని, సుమలత, సిద్ధిక్, శ్రీనివాసులు వ్యవహరించారు.

## స.హ చట్టంపై అవగాహన పెంచుకోవాలి

▸ **సామాజికవేత్త మాలకొండ రెడ్డి**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవనీతిని నియంత్రించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ప్రజా స్వామ్యంలో అధికారం సొమ్ము ప్రజల దని పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు. 2005లో కేంద్ర ప్రభుత్వం ఈ సహా చట్టాన్ని తీసుకోరావడం జరిగింది అన్నారు ఈ చట్టం అమలు చేసి 18 సంవత్సరాలు అయిందని తెలిపారు. ఈ సహ చట్టం ప్రకారం సెక్షన్ 4, 1 బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కాత్యాలయం దగ్గర ఈ సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పోరులకి 30 రోజుల్లో ఇవ్వాలన్నారు నిర్లక్ష్యం చేసిన. జాప్యం చేసిని 25వేల రూపాయల వరకు అపరాధ రుసుము వేయొచ్చు అన్నారు. ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలన లో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.

## కొత్త ఓట్లు నమోదులో విచారణ ఉండాలి

▸ **తహసిల్దార్ స్వప్న ఆదేశం**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కొత్త ఓట్లు నమోదు చేసే ప్రక్రియలో విచారణ చేపట్టాలని బూత్ లెవలింగ్ ఆఫీసర్లను తహసిల్దార్ స్వప్న ఆదేశించారు. గురువారం ఆమె రెవెన్యూ కార్యాలయంలోని చాంబర్ నందు కొత్త ఓట్లు నమోదు తదితర అంశాల పైన బిఎల్ఓలకు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడారు. బిఎల్ఓ రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర ప్రాంతాలు చెందిన కొంతమంది వ్యక్తులు ముత్తుకూరు మండలంలో ఓటు నమోదు చేయించుకోవాలని చూస్తే జాగ్రత్త వహించాల్సిన బాధ్యత బిఎల్ఓలపై ఉందన్నారు. రిజిస్టర్ నిర్వహణ ఐదు రోజుల్లో పూర్తి కావాలని తహసిల్దారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకులు పారా లీగల్ వాలంటీర్లు : జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల పాత్ర చాలా కీలక మైందని సమాజ సేవకులుగా వారు రాణించవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్‌లో జరిగిన పారా లీగల్ వాలంటీర్ల సదస్సులో న్యాయమూర్తి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పారా లీగల్ వాలంటీర్లు నగరాల్లో గ్రామాల్లో అట్టడుగు పేద ప్రజానీకం నివసించే ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి వారికి ఎంతో మేలు చేకూర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పారా లీగల్ వాలంటీర్లు గ్రామాల్లో సమస్యలు పెరగనివ్వకుండా ఆయా సమస్యలను లోక్‌అదాలత్ లోని మీడియేటర్ల ద్వారా న్యాయమూర్తుల ముంగిటకు తీసుకొచ్చి సమస్యలు పరిష్కారం చేయవచ్చని ఇందువల్ల ఇరువర్గాలకు అనేక వ్యయ ప్రయాసలు తప్పుతాయని పేర్కొన్నారు ఒక్కోసారి చిన్న వివాదమే చిలికి చిలికి గాలివానగా మారి వైరి పక్షాలు ఆస్తులు పోగొట్టుకోవడంతోపాటు సమాజంలో విలువైన కాలాన్ని గౌరవాన్ని కూడా పోగొట్టుకుంటారని అటువంటి వ్యక్తుల మధ్య సయోధ్య ఏర్పరిచి వారి సమస్యలను ఫ్రీ లిటిగేషన్ ద్వారా న్యాయమూర్తుల దృష్టికి తీసుకువస్తే వారికి చక్కని పరిష్కారం లభిస్తుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. ప్రతి పారా లీగల్ వాలంటీర్ క్రమశిక్షణతో పని చేయాలని కూడా న్యాయమూర్తి సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడుతూ.. లీగల్ వాలంటీర్లు ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చి ఇరువర్గాల ప్రజలకు న్యాయ సహాయం చేయవచ్చని సూచించారు వాలంటీర్లు అవసరమైతే న్యాయమూర్తులను సైతం సంబంధిత గ్రామాలకు తీసుకెళ్లి అక్కడ సభలు సమావేశాలు ఏర్పరిచి గ్రామీణ ప్రాంతాల్లోని అట్టడుగు ప్రజానీకానికి న్యాయవిజ్ఞానం కలిగించేలా చర్యలు తీసుకోవచ్చని కూడా పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థ సభ్యురాలిగా లోక్‌అదాలత్ మెంబర్‌గా గతంలో పనిచేసిన న్యాయవాది డి.శివ కామేశ్వరి ప్రసంగిస్తూ పారా లీగల్ వాలంటీర్లకు సమాజంపై చక్కని అవగాహన ఏర్పడుతుందని వారు గ్రామాలలోని వ్యక్తుల మధ్య ఏర్పడిన వివాదాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించవచ్చని పేర్కొన్నారు వాలంటీర్లు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యక్తుల మధ్య విభేదాలు రానివ్వకుండా వారి సమస్యను కోర్టు దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ప్రామిసరీ నోట్ల కేసులలో చెక్కు కేసులలో భార్య భర్తల వివాదాలలో అస్థి తగాదాలలో వాలంటీర్లు ఇరువర్గాలను కోర్టుకు రప్పించి వారి మధ్య వివాదాలను సామరస్య పూరిత వాతావరణంలో పరిష్కరించవచ్చని సూచించారు. అనేకమంది మహిళలు వారి హక్కులను తెలుసుకోలేక అంధకారంలో మగ్గిపోతున్నారని అటువంటి మహిళలకు చైతన్యం కలిగించి వారి హక్కులకు రక్షణ కల్పించవచ్చని న్యాయవాది శివకామేశ్వరి పేర్కొన్నారు వాలంటీర్లు అంకితభావంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని కూడా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పారా లీగల్ వాలంటీర్లు మధ్యవర్తిత్వ ప్రతినిధులు కోటేశ్వరరావు లక్ష్మీపతి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మెజారిటీ ఎంపీటీసీలు ఉన్నాం..

# అవిశ్వాస తీర్మానానికి అనుమతి నివ్వండి !



### కావలి ఆర్డీఓకు మండల ఎంపీటీసీలు వినతి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మెజారిటీ ఎంపీటీసీల ఆమోదాన్ని కోల్పోయిన, వింజమూరు మండల ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి అనుమతి నివ్వాలని కావలి ఆర్డిఓ వంశీకృష్ణకు వింజమూరు మండలంలోని ఎనిమిది మంది ఎంపీటీసీలు వినతిపత్రం అందజేశారు. గురువారం, వింజమూరులోని నడిమూరు ప్రాదేశిక నియోజకవర్గం ఎంపీటీసీ సభ్యురాలు వనిపెంట హైమావతి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో, మండల ఉపాధ్యక్షులు, ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలతల సారథ్యంలో, 8మంది ఎంపీటీసీలు, వారి అనుచరవర్గం, పలు వాహనాలలో బయలుదేరి కావలి ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని, ఆర్డీవో వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీటీసీ సభ్యుల విశ్వాసాన్ని కోల్పోయిన, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానానికి అనుమతి నివ్వాలని కోరారు. 2021 అక్టోబర్ 8న ఎంపీపీగా ప్రమాణస్వీకారం చేసిన ఇనగనూరి మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో మొత్తం 15 సర్వసభ్య సమావేశాలు జరగగా, 10 సభలు మాత్రమే నిర్వహించారని, ఏడు సర్వసభ్య సమావేశాలను వాయిదా వేశారని తెలిపారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి నిధులు, నిరుపయోగంగా ఉన్నాయని, మా మండల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, అవిశ్వాసానికి అనుమతినివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, కాటం ప్రసన్న, సాదం మౌనిక, పల్లా పురుషోత్తం, ఉంటా రత్నమ్మ, గవ్వల మల్లికార్జున, కొండాపురం మాజీ జడ్పీటిసి సభ్యులు దామా మహేష్, సీనియర్ నాయకులు, మంచాల శ్రీనివాసులు నాయుడు, చల్లా శ్రీనివాసులు యాదవ్, కాటం రమణారెడ్డి, కర్ణం శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి గణపం రామకృష్ణ రెడ్డి మందాడి రాఘవరెడ్డి, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, భీమిరెడ్డి రామిరెడ్డి, భోగి రెడ్డి ఓబుల్ రెడ్డి అంకి పెద్దన్న, తదితరులు ఉన్నారు.

## ట్రస్టు ద్వారా పెళ్లికి ఆర్థికసాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిరుమలాపురం పంచాయతీ దుంపవారిపల్లి గ్రామానికి చెందిన కంచర్ల తిరుపతయ్య, లక్ష్మీదేవిల దంపతుల కుమార్తె వెంకటలావణ్య వివాహం సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచన మేరకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతినిధులు గురువారం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు జల్సాయాదవ్, హరీష్ యాదవ్, టీడీపీ నాయకులు పచ్చవ మాలకొండయ్య, నరేష్, మాధవరెడ్డి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలు తనిఖీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని ఎరువుల దుకాణాలను గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొదలకూరు వ్యవసాయ సంచాలకులు శివ నాయక్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి షాపులో స్టాక్ రికార్డులు, బిల్లులు సరిగా ఉన్నాయో లేవో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుత సీజన్లో రైతులుకు అవసరమైన ఎరువులు నిర్వహించారా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వింజమూరు ఏడిఏ శేషగిరిరావు, ఏవో వాసు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి రూ.10వేలు ఆర్థికసాయం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాలెం పంచాయతీ వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన దుగ్గినబోయిన శ్రీనివాసులు, సుబ్బమ్మ దంపతుల కుమార్తె శిరీష వివాహం సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచన మేరకు కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతినిధులు గురువారం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు గానుగపెంట ఓబులరెడ్డి, గడ్డం శ్రీనివాసులు, తుమ్మల కిరణ్, సత్తినపల్లి శ్రీరాములు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంగిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ క్రమశిక్షణగా ప్రతిరోజు యూనిఫామ్ వేసుకుని పాఠశాలకు రావాలని, రోజు ఉదయం సాయంత్రం పూట ఇంటి వద్ద హెూంవర్క్ పూర్తి చేసి చదువుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్స్ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ తప్పుగా రాసిన విద్యార్థులకు సందేహాలను నివృత్తి చేస్తూ వివరించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. లైబ్రరీ బుక్స్, తరల్‌కు సంబంధించిన కార్డులు, పుస్తకాలను విద్యార్థులకు ప్రతిరోజు ఇస్తూచదివించాలని తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేటెడ్‌గా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## నేటి నుంచి యూరియా పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక కొట్టాలపల్లి సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రైతులకు యురియా పంపిణీ చేయడం జరుగుతుందని సొసైటీ చైర్మన్ గడ్డం వెంకటసామయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సొసైటీకి 13 టన్నుల యూరియా (300 బస్తాలు) వచ్చిందని, అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకం తీసుకురావాలని ఆయన కోరారు.

# జగన్ పాలనలో మెడికల్ కళాశాలలు నిలిచిపోయాయి

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫైర్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి, వెంకటాచలం మండలం మాజీ మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. సర్వేపల్లిలో గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన, మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్‌షోల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సోమిరెడ్డి వివరించారు. రూ.500 కోట్లతో చేపట్టిన మెడికల్ కళాశాలకు వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.10.70 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2022 ఆగస్టులో జీఓ ఇచ్చి, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసిన తర్వాత అధికారం కోల్పోయే సమయానికి కేవలం 14శాతం పనులు మాత్రమే చేశారు. ఇప్పుడు నేనెళ్లి ఆ కాలేజ్ చూడాలంటూ హడావుడి చేస్తున్నారని అన్నారు. జగన్ రోడ్‌షోల పట్ల కూడా ఆయన తీవ్రంగా స్పందించారు. రోడ్‌షో పేరుతో ర్యాలీలు చేయడం, అమాయకులను బలితీసుకోవడం, ఆ తర్వాత రప్పారప్పా అంటూ రెచ్చగొట్టడం వైసీపీకి అలవాటుగా మారింది. రెంటపాళ్ల పర్యటనలో టైర్ల కింద నిండు ప్రాణం నలిగిపోయినా ఆస్పత్రికి తీసుకెళ్లాలనే జ్ఞానం కూడా లేని నాయకత్వం జగన్‌దే. ఇప్పుడు మళ్లీ 60 కిలోమీటర్ల రోడ్‌షో చేస్తారంట. ప్రజల మేలు కోసం పనిచేయాల్సిన వారు వారి ప్రాణాలతో ఆడుకోవడం తగదు అని అన్నారు. హైకోర్టు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ సోమిరెడ్డి చెప్పారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తే తప్పు ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొన్ని భవనాలు పూర్తికాకపోవడం సహజం. కానీ ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేట్ పెట్టుబడితో కళాశాలలు నిర్మిస్తే అభ్యంతరం ఏమిటి అని ప్రశ్నించారు. అలాగే ఆయన పేర్కొన్నారు పులివెందుల మెడికల్ కళాశాలను తప్ప మిగిలిన అన్ని కళాశాలల నిర్మాణాలను జగన్ రెడ్డి నిర్లక్ష్యం చేశారు. కొత్తగా కళాశాలలు రావాలి అంటే ప్రభుత్వం పర్యవేక్షణలో ప్రైవేట్ విధానంలో నిర్మిస్తే ఎటువంటి ఇబ్బంది లేదు' అని స్పష్టం చేశారు. కల్తీ మద్యం స్కాం విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన అన్నారు. రూ.3500కోట్ల మద్యం స్కామ్ చేసిన జగన్ రెడ్డి ఇప్పటికీ బయట కూర్చుని ఉపన్యాసాలు చేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం అయితే నిందితులను సస్పెండ్ చేసి జైలుకు పంపింది. కానీ జగన్ మాత్రం తనవారి పై చర్యలు తీసుకోలేదు. ఆ స్కామ్‌లోని వేల కోట్ల రూపాయలు లోటస్ పాండ్‌కే చేరాయని ఆరోపించారు. చివరిగా సోమిరెడ్డి అన్నారు ఇప్పటికైనా జగన్ రెడ్డి తన పద్ధతి మార్చుకుని ప్రజల మేలు కోసం పనిచేయాలి. వ్యక్తిగత స్వార్థం వదిలి ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలి.

## వరుస హత్యల నివారణకు హై లెవెల్ మార్గాలను

# పోలీసులు అన్వేషించాలి : బుధవరపు బాలాజీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో వరుస హత్యల నివారణకు హై లెవెల్ మార్గాలను పోలీసులు అన్వేషించాలని బుధవరపు బాలాజీ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు నగరంలో రౌడీయిజాన్ని హత్యలను దోపిడీలను దౌర్జన్యాలను అరికట్టాలంటే సాధ్యపడే పరిస్థితులు కనిపించడం లేదు. నెల్లూరు నగరంలో చీకటి పడితే గంజాయి మాదకద్రవ్యాల స్వీకరించిన యువకులు నగరంపై వీరంగం చేస్తున్నారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేసే పోలీసులకు ద్విచక్ర వాహనాలలో తాగి తటస్థ పడుతున్న యువకులను తనిఖీ చేస్తే మారణాయుధాలు పెట్టుకుని ఉండటం చూసి పోలీసులు నివ్వెర పోయారు. ఎవరినైనా అనుమానితులను పోలీసులు స్టేషన్‌కు తీసుకుని వెళ్లిన వెంటనే రాజకీయ నాయకులు పోలీస్ స్టేషన్లకు ఫోన్ చేసి వాడు మా వాడు వదిలేయండి అని చెబుతున్నారు. అధికార పార్టీ నాయకుల ఫోన్లకు తలనొప్పి ఎందుకులే అని రౌడి గ్యాంగులను పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే రాజకీయ అండ దౌర్జన్యాలు దోపిడీలు చేసి వ్యక్తులకు మేము అధికార పార్టీ అని చెబుతుండడంతో పోలీసులు ప్రేక్షక పాత్ర వల్లనే నెల్లూరు నగరంలో శాంతి భద్రతలు క్షీణించాయి. గతంలో పనిచేసిన ఎస్పీ గారు అనుసరించినత ఉదాసీనత వైఖరి వల్లనే అనేక కత్తిపోట్లు హత్యలు జరిగాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. నెల్లూరులో నేర నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు మంత్రుల ఎమ్మెల్యేల సిఫారసులకు లోబడకుండా ఉన్నత స్థాయి ఆలోచన చేసినట్లయితే చేసినట్లయితనే నేర నియంత్రణ సాధ్యమవుతుంది. నగరంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని సమాజం కోరుకుంటుంది.

# పౌష్టికాహారం తల్లీబిడ్డలకు ఆరోగ్యదాయకం : సూపర్‌వైజర్ శ్రీదేవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పోషకవిలువల ఆహారం తల్లీ,బిడ్డలకు ఆరోగ్యదాయకమని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ డి.శ్రీదేవి పేర్కొన్నారు. రాష్ట్రీయ పోషణ్‌మా మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఆత్మకూరు మండలం బండారుపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమకు అందుబాటులో లభించే వాటితో తయారు చేసిన పౌష్టికాహారపధార్థాలను ఆమె పరిశీలించి వాటిని గురించి గర్భిణీలు, బాలింతలకు శ్రీదేవి వివరించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా శ్రీదేవి ప్రసంగిస్తూ తల్లీ,బిడ్డల ఆరోగ్యం లక్ష్యంగా, గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలకు తగినంతగా పౌష్టికాహారం అవసరమని భావించిన ప్రభుత్వం ప్రత్యేకంగా పలు కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. అందులోభాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలురకాల పోషకవిలువల వస్తువులను ఉచితంగా అందజేస్తుందన్నారు. దాంతోపాటు ఇంకా తమకు అందుబాటులో ఉండే పలురకాల పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని, రక్తహీనత లేకుండేలా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన పోషణ్‌మా మాసోత్సవాలను నిర్వహించి మహిళలందరికీ అవగాహన పెంపొందిస్తున్నామని, అందరూ తగిన అవగాహనతో చైతన్యం పొంది అవసరం మేరకు తగినంతగా పౌష్టికాహారం తీసుకోవాలని శ్రీదేవి సూచించారు. చిన్నారులకు కూడా తగినంతగా పోషకవిలువల ఆహారం అందించాలని, ఆరోగ్యసూచనలు పాటించాలని, తగిన సమయాల్లో టీకాలు వేయించాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తల, ఆరోగ్య కార్యకర్తల సూచనలు పాటించాలని కూడా శ్రీదేవి సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటసుబ్బమ్మ, భాగ్యమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్మికుల జనరల్ బాడీ సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పడారుపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లోని ఆశా కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయు ఆల్ ఇండియా మహాసభల కర్తవ్యాలను తెలియజేయడం జరిగింది. సీఐటీయు జిల్లా మహాసభలు 11, 12 తేదీలలో నరుకూరులో జరుగుతున్నాయి.ఆ సందర్భంగా 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం 9 మందితో కమిటీ ఏర్పాటు అయింది. అధ్యక్ష కార్యదర్శులుగా శాంతి ఉమా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ మహిళా సంఘం రూరల్ కార్యదర్శి షేక్ షాహినా బేగం పాల్గొన్నారు.

### కండలేరు డ్యామ్ షట్టర్స్ మరమత్తులు అసంపూర్తిగా ఉన్నాయి

## నీటి లీకేజీ కొనసాగుతోంది : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కండలేరు డ్యాం హెడ్ రెగ్యులేటర్ షటర్స్ నుండి నీరు లీకేజ్ అవుతుంది. డ్యాం హెడ్రెగ్యులటర్ మరమ్మత్తులు అసంపూర్తిగా ఉన్నాయని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డ్యాం షట్టర్స్ స్ట్రక్ అయ్యి నీటి విడుదల సమయంలో మొరాయిస్తూ ఉన్నాయి. ప్రభుత్వం వాటి మరమ్మతుల కోసం టెండర్లు పిలిచింది. కోటి రూపాయలతో రోప్స్, బేరింగ్, షట్టర్ల అమరిక పనులు చేపట్టారు. డ్యామ్ హెడ్ రెగ్యులేటర్ వద్ద కాంట్రాక్టర్ మరమ్మత్తులు చేసినప్పటికి షట్టర్లు సక్రమంగా నియంత్రణలోనికి రాలేదు. నీటి లీకేజ్ కొనసాగుతుంది. అంతరాష్ట్ర ప్రయోజనాలతో కూడుకున్న కండలేరు డ్యాం హెడ్ రెగ్యులేటర్‌లో మర మత్తులను నిపుణులు పరిశీలించి సూచనలు చేసి నీటి లీకేజీని అరికట్టాలని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వర్షిత, మహేశ్వరి సీడ్స్ తనిఖీ : విజిలెన్స్ అధికారులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ మండలంలోని సీడ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను ఏడీఏ కోవూరు మండల వ్యవసాయ అధికారి నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేశారు. నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టే పాలెంలోని వర్షిత సీడ్స్‌ను, సౌత్ మోపూరు లోని మహేశ్వరి సీడ్స్‌ను తనిఖీ చేసి రికార్డ్స్‌ను పరిశీలించి స్టాక్ వివరాలు తనిఖీ చేయడం జరిగింది. అన్ని వివరాలు సరిగా ఉన్నాయని తెలియజేశారు. తరువాత ఎటువంటి నకిలీ విత్తనాలు తయారు చేసిన విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## సీఐటీయు మహాసభలకు తరలిరండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం కేంద్రంగా నరుకూరు గ్రామంలో జరగనున్న సిఐటియు 12వ జిల్లా మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. గురువారం శ్రామిక భవనంలో నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 11, 12వ తేదీల్లో సభలు జరుగుతాయని తెలియజేశారు. సందర్భంగా మహాసభల బ్రోచర్లు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీపోటీల్లో అరుదైన విజయం సాధించిన నెల్లూరు జట్టు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కర్నాటకలోని బెల్గామ్‌లో రాణిచెన్నమ్మ విశ్వవిద్యాలయంలో జరిగిన దక్షిణభారత అంతర్‌విశ్వవిద్యాలయాల కబడ్డి పోటీల్లో నెల్లూరు జట్టు ఐదురౌండ్‌లు విజయం సాధించి అరుదైన పురస్కారం పొందారు. ఆత్మకూరులోని డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజిలో కాలేజి యాజమాన్యం, ప్రిన్సిపాల్ జి.వరకుమారి, పిడి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధతో గతంనెలలో ఆత్మకూరులో అంతదర్ విశ్వవిద్యాలయ కాలేజిలస్థాయి పోటీలు నిర్వహించడం, వారికి ప్రత్యేకంగా 10రోజల పాటు తర్ఫీదు ఇవ్వడం జరిగింది. బెల్గామ్‌లో దక్షిణభారత అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయి పోటీల్లో అరుదైన విజయం సాధించిన నెల్లూరు జట్టును నెల్లూరు విక్రమసింహపురి విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సిలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ కనుమూరి సునీత క్రీడాకారులను, కోచ్‌లను అభినందించారు. ఈ జట్టులో ఆత్మకూరు డాక్టర్ ఎస్ఆర్‌జె డిగ్రీకాలేజికి చెందిన ఐదు మంది క్రీడాకారులు ఉండడంతో వారిని,



ఎస్ఆర్‌జెకాలేజి పి.డి సిరిమామిళ్ళ వెంకటేశ్వర్లును వారు అభినందించారు. క్రీడాకారులను గురువారం స్థానిక ఎస్ఆర్‌జెడిగ్రీకాలేజిలో కరస్పాండెంట్ ఎస్.రాధాకృష్ణయ్య, ఇన్‌చార్జ్‌ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

# మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం అత్యంతావశ్యకం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహిళలు, చిన్నారులు, ప్రధానంగా గర్భిణీలు, బాలింతలకు తగినంతగా పౌష్టికాహారం అత్యంతావశ్యకమని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి పేర్కొన్నారు. గురువారం రాష్ట్రీయ పోషణ్‌మా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించగా సూపర్‌వైజర్ కస్తూరి అతిథిగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను ఆమె పరిశీలించి వాటిని గురించి అందరికి వివరించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కస్తూరి ప్రసంగిస్తూ గర్భిణీలు, బాలింతలకు తగినంతగా పోషకవిలువల ఆహారం అవసరమని, వారు రక్తహీనతకు గురికాకుండేలా, ఆరోగ్యవంతంగా ఉండేలా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పాలు, కోడిగ్రుడ్లు, బాలామృతం, తదితర పోషకవిలువల ఆహారాన్ని అందిస్తుందని, వాటిని సంబంధిత లబ్దిదారులే వినియోగించుకోవాలని ఆమె సూచించారు. దాంతోపాటు అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టికాహార పధార్థాలు తమకు అందుబాటులో లభిస్తాయని, వాటిని కూడా గర్భిణీలు, బాలింతలు తీసుకోవాలని ఆమె కోరారు. తగినంతగా పోషకాహారం, సమతులాహారం తీసుకుంటే తల్లీ,బిడ్డా ఆరోగ్యంగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. అందరికీ అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా తాము అంగన్‌వాడీకేంద్రాల వైదికగా అవగాహనాసదస్సులను ముమ్మరంగా నిర్వహిస్తున్నామని, అందరూ ఈ సదస్సుల ద్వారా అవగాహన పెంపొందించుకోవాలని, ఆచరించాలని కస్తూరి కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వేణుకుమారి, వాణి, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నివేశన స్థలాల పట్టాల పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి పంచాయతీలో పేదలకు పంపిణీ చేసిన ఇంటి నివేశన స్థలాల పట్టాలను గురువారం రెవెన్యూ ఇనస్పెక్టర్ పఠాన్ అబ్బాస్ ఖాన్ పరిశీలించారు. వివరాల మేరకు గ్రామానికి వెళ్లే రహదారి పక్కన గల 1190, 1191 సర్వేనెంబర్లలో 1987, 88 సంవత్సరాల్లో 140 పేదలకు ఇంటి నివేశన స్థలాలు వం పిణీ చేశారు. అప్పటి నుంచి లబ్దిదారులు ఏలాంటి నిర్మాణాలు చేపట్ట లేదు. ఇటీవల లేఅవుట్కు పక్కనే జాతీయ రహదారి నిర్మాణం జరగడంతో ఎవరికి వారుగా బేస్మట్టాలు నిర్మించారు. ప్రభుత్వం గ్రామానికి రూ.42 లక్షలతో కమ్యూనిటీ, రూ.30 లక్షలతో పంచాయతీ భవనాలను మంజూరు చేసింది. అయితే వాటి నిర్మాణానికి స్థలం లేకపోవడంతో ఇటీవల ఉదయగిరిలో నిర్వహించిన మెగా గ్రీవెన్స్‌లో గ్రామస్తులు ఆత్మకూరు ఆర్డీవో పావనికి వినతిపత్రం అందజేశారు. ఆమె ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు లేఅవుట్లో నివేశన స్థలాలు పొందిన లబ్దిదారుల వివరాలను పరిశీలించడంతోపాటు పట్టాలు లేకుండా ఎవరైనా స్థలాలను ఆక్రమించి బేస్మట్టాలు కట్టారా అనే కోణంలో విచారణ చేపట్టారు. విచారణలో గుర్తించిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేసి ఖాళీ స్థలం ఉంటే భవన నిర్మాణాలకు స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

# సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ జన్మదిన వేడుకలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలో గురువారం సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ వేలూరు కేశవ చౌదరి జన్మదిన వేడుకలు వికేసి శిష్యులు జంజం నారాయణ, ఎం కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ చేత ప్రాజెక్ట్ ఛైర్మన్ వేలూరు కేశవ చౌదరి పేరు మీద అభిషేకం చేయించారు. కేశవ చౌదరి ఉన్నత పదవులు పొందాలని పుట్టినరోజు సందర్భంగా శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర స్వామిని వికేసి శిష్యులు జంజం నారాయణ, ఎం.కృష్ణ వేడుకున్నారు. అనంతరం సోమశిల ప్రాజెక్టు కార్యాలయంలో భారీగా కేకు కట్ చేయడం జరిగింది. ఈ కేకును ప్రాజెక్టు సిబ్బందికి అందజేశారు. అనంతరం గిరిజనులకు వంద మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, ప్రాజెక్టు సిబ్బంది, వికేసి అభిమానులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలం విరువూరులో శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడు తుందని వింజమూరు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథులు మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మెరుగ మురళి పాల్గొంటారని తెలిపారు. కావున వింజమూరు మండలం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు నాయకులు అందరూ హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# విద్యార్థులకు సెమిస్టర్ 2 బుక్స్ పంపిణీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి 3500 మంది విద్యార్థులకు సెమిస్టర్ బుక్స్ గురువారం వివిధ పాఠశాలలకు అందజేసినట్లు ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సెమిస్టర్ బుక్స్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

# బంగారుకుటుంబం ఇంటినిర్మాణానికి శంఖుస్థాపన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బంగారుకుటుంబంగా ప్రభుత్వంచే గుర్తించబడిన ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లికి చెందిన పేద గిరిజనకుటుంబీకురాలు కత్తి జ్ఞానమ్మ–సుబ్రహ్మణ్యం దంపతులకు స్వంత గృహనిర్మాణానికి గురువారం ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని, తెలుగుదేశం నాయకులు, హౌసింగ్ అధికారులు పనుల ప్రారంభానికి భూమిపూజ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పి4పథకం ప్రారంభించి పేదవారిని బంగారుకుటుంబాలుగా, దాతలను మార్గదర్శకులుగా ఎంపికచేయడం, దాతలు ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకొని వృద్ధిచేసేలా నిర్ణయించిన విషయం విధితమే. మే 1వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆత్మకూరులో పర్యటించిన సందర్భంగా చెర్లోయడవల్లికి చెందిన పేద గిరిజన కుటుంబం అయిన కత్తిజ్ఞానమ్మ, సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని బంగారుకుటుంబంగా ఎంపికచేయగా నాగేశ్వరరావు అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్న విషయం, ఆ కుటుంబాన్ని అన్నివిదాలా ఆదుకుంటానని హామీ ఇవ్వడం తెల్సిందే. ఆకుటుంబం పట్ల స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఆర్డీవో భూమిరెడ్డి పావని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. దాత నాగేశ్వరరావు ఆకుటుంబజీవనోపాధికి గాను మేకలు కొనుగోలు చేసుకునేలా ఒక లక్షరూపాయలను విరాళంగా అందజేశారు. ఆర్డీవో పావని ఆ కుటుంబానికి గృహనిర్మాణం కోసం ఇంటినివేశనస్థలాన్ని మంజూరు చేయగా హౌసింగ్ అధికారులు గృహాన్ని మంజూరుచేసి ఇటీవల ఇంటినిర్మాణానికి స్థలాన్ని కూడా పరిశీలించారు. గురువారం అధికారులు, నాయకులు జ్ఞానమ్మ ఇంటి నిర్మాణానికిగాను భూమిపూజచేసి పనులు ప్రారంభించగా దత్తత తీసుకున్న నాగేశ్వరరావు అందుకుతగిన ఆర్థికసాయమందించారు. ఆర్డీవో పి4పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని డివిజన్‌లో ఐదువేలమందిని గుర్తించారు. జ్ఞానమ్మ కుటుంబాన్ని అన్నివిదాలా ఆదుకునేలా ఆమె దృష్టి సారించగా దాత నాగేశ్వరరావు తనవంతుగా చేయూనిస్తున్నారు. మొత్తంమీద జ్ఞానమ్మ కుటుంబ జీవనోపాధికి లక్షరూపాయల విరాళంతో మేకలు కొనుగోలు చేయగా ఇంటిస్థలం, ఇల్లు మంజూరుకాగా పనులకు శ్రీకారం చుట్టడంతో ఆమెకు స్వంత ఇల్లు సమకూరనుంది. తనను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, ఆర్డీవో, హౌసింగ్ అధికారులు, గ్రామ, మండల తెలుగుదేశం నాయకులకు జ్ఞానమ్మ, సుబ్రహ్మణ్యం దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పి4పథకంద్వారా పేదకుటుంబానికి పూర్తిస్థాయిలో సహకారం అందించి వారిని బంగారుకుటుంబంగా మార్చే ఉద్దేశ్యంతో దాతలు, ప్రభుత్వం



సహకారమందిస్తుందని ఆర్డీవో పావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ మోహన్‌రావు, డీఈ కె.రవికుమార్, ఏఈ శరత్‌చంద్ర, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు పట్టణ, మండల తెలుగుదేశం అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, సీనియర్ టిడిపి నాయకుడు, చెర్లోయడవల్లి మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలి

- విధుల పట్ల అలసత్వం వహిస్తే తగిన చర్యలు
- ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** అధికారులు అలసత్వం వీడి అంకిత భావంతో ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజా సమస్య ల పరిష్కరానికి పాటు పడాలని ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి పేర్కొన్నారు. సీతారామపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ఆయా శాఖల నివేదికలను సభలో చదివి వినిపించారు. ఎంపీటీసిలు, సర్పంచ్ లు గ్రామాలలో నెలకొన్న సమస్యలను ఎంపీపికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసి పీసీ అల్లూరు రాజు, పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు సమావేశాలకు, విధులకు సక్రమంగా హాజరు కావటం లేదని ప్రజా సమస్యలను గాలికి వది లేస్తున్నారని ఎంపీపి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తరచూ సమావేశాలకు డుమ్మా కొడుతున్న అధిరులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీరు మారక పోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకుని రెగ్యులర్ ఎంపీడిఓను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా తగిన సౌకర్యాలు కల్పించి మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో అధికారులు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పిటీసి చెరుకుపల్లి రమణారెడ్డి, వైస్ ఎంపిపి క్రిష్ణా రెడ్డి, ఇంచార్జి ఎంపిడివో చంద్రశేఖర్, ఎంఈవో మస్తాన్ వలి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన జనసేననేత నలిశెట్టి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజ కవర్గంలో గత ఆరేళ్ళుగా పరిశీలిస్తే ఏపార్టీలో లేనివిధంగా నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ అనేకానేక ప్రాధాన్యతాంశాల్లో పోరాటాలను అలుపుసొలుపు లేకుండా వ్యయ ప్రయాసలతో నిర్వహించారు. దాంతోపాటు కార్యకర్తలకు ఏమాత్రం ఇబ్బందికలిగినా అండగా భరోసాగా ఉంటుంటారు. ఆరోగ్యం, విద్య తదితర ఇబ్బందుల్లో ఉన్న వారికి తమవంతుగా చేయూతనిస్తూ ఆర్థికసాయ మందిస్తుంటారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన, రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలు, స్థానిక సమస్యలపై అనేకవిదాలుగా పోరాటాలు చేశారు. ఆయన ధర్నాలు, రాస్తారోకోలు, పాద యాత్రలు, రిలే నిరాహారదీక్షలు, ఆమరణ నిరా హారదీక్షలు తదితర ఆందోళనలతోపాటు జిల్లా అధికారులు, పలువురు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించి ఆయా సమస్యల ప్రాధాన్య తను వివరించారు. కొన్ని సమస్యలపై రాష్ట్ర న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించి తగు ఫలితం పొందగా రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ప్రయోజనం కలిగింది. అదే చుక్కలభూముల సమస్య. ఈసమస్యను పరిష్కరించాలని, చుక్కలున్నా యన్న నెపంతో రైతుల భూములకు వారికి హక్కులు లేకుండా చేయరాదని, ప్రభుత్వం ఈ భూములను స్వాధీనంచేసుకోవాలన్న యోజనను విరమించుకోవాలని ఆయన అనేక ఉద్యమాలు చేసి ఫలితంలేకపోగా హైకోర్టుకు వెళ్ళి కొంతమేరకు ఫలితం సాధించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో సోమశిల ఆప్రాన్‌పనులను నిర్లక్ష్యంచేయడం, సమగ్రసోమశిల సమకూరకపోవడం, చుక్కలభూములు, కాలయాపన జరుగుతున్న నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పనులు వేగవంతం చేసి ఈ మెట్టప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని, నారంపేట వద్ద ఏర్పాటు కావాల్సిన సెంచరీ ఫ్యాక్టరిని కడపకు తరలించిన సమయంలో , స్థానికంగా రోడ్లు, రవాణా, డ్రైన్ తదితర సమస్యలపై ఆయన అనేకదపాలు శ్రీధర్ ఆందోళనాకార్యక్రమాలు నిర్వహించారు. ఆత్మకూరునుండి నెల్లూరుకు, సోమశిల నుండి నెల్లూరుకు పాదయాత్ర నిర్వహించారు. తహశిల్దారు కార్యాలయ ఆవరణలో 10రోజులపాటు రిలేనిరాహార దీక్షలు చేపట్టారు. ఆత్మకూరులో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టగా 3రోజుల అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి ఏదో తూతూమంత్రంపు హామీలిచ్చి దీక్షను విరమింపజేశారు. తగ ప్రభుత్వ హయాంలో ప్రజాసమస్యలను గాలికొదిలారని, నిర్మాణాలు నిలిపివేశారని, మౌళికవసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారంటూ ఆయన తమ నాయకులు, కార్యకర్తలతో అనేక పోరాటాలు చేశారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు నియోజకవర్గంలో 3నెలలపాటు శ్రీధర్ ఊరూవాడా పవనన్నప్రజాబాట కార్యక్రమం నిర్వహించి అన్ని ప్రాంతాల్లో సమస్యలను గుర్తించి సంబంధిత అధికారులకు సమర్పించారు. రానున్న కూటమి ప్రభుత్వంలో తాను అధినేతల దృష్టికి తీసుకెళ్ళి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అప్పట్లో హామీ ఇచ్చిన శ్రీధర్ ఆ సమస్యలను తమ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళుతున్నారు.

# ఆత్మకూరును జిల్లా చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గకేంద్రంగా, డివిజన్‌కేంద్రంగా ఉన్న ఆత్మకూరును జిల్లాకేంద్రంగా మార్చాలని, ఆత్మకూరు మండలాన్ని రూరల్‌మండలంగా మార్చాలని, సంగంమండలంలోని వీర్లగుడిపాడు గ్రామాన్ని సమీపంలో ఉన్న ఆత్మకూరు మండలానికి మార్చాలని ఈప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు కోరుతున్నారు. అనాదిగా ఈకోర్కెలు ఉన్నా ఇటీవల జిల్లా, మండల మార్పుల పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం నియమించడం తో వారు పరిశీలించేలా వారికి ఒక వినతిపత్రం అందించేలా యోచిస్తున్నారు. ఇప్పటికే ఆత్మకూరు డివిజన్‌కేంద్రంగా, నియోజకవర్గ కేంద్రంగా, నెల్లూరు-ముంబాయి జాతీ యరహదారిపై ఉంది. జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఉంది. ఆర్డీవో, డీఎస్పీ, వివిద శాఖల డివిజన్ కార్యాలయాలతో ఉంది. సమీపంలో పెన్నానది ఉంది. అవసరమైన స్థలాల అవకాశం ఉంది. శ్రీకాళహస్తి-నడికుడి రైలు మార్గం ఆత్మకూరుమీదుగా రానుంది. రెండు జాతీయరహదారులున్నాయి. అన్నివసతులు, వనరులు ఉన్న ఆత్మకూరును జిల్లా కేంద్రంగా మార్చితే రెండు నియోజకవర్గాలకు అత్యంత అనుకూలంగా ఉంటుంది. మంత్రివర్గ ఉపసంఘ ప్రతినిధులు ఇక్కడి ప్రజల చిరకాలవాంఛగా ఉన్న ఆత్మకూరును జిల్లాగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో జిల్లాలు నూతనంగా ఏర్పాటు చేసినసమయంలో పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రం అనగా నేడు ఈనిబంధనలు సడలించినందున ఆత్మకూరును పరిశీలించాలని కోరుతున్నారు. కాగా ఆత్మకూరు మండలం గతంలో పట్టణంతోసహా 24పంచాయతీలతో ఉండేది. ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చినందున మిగతా 21పంచాయతీల మండలాన్ని ఆత్మకూరు రూరల్ మండలంగా నామకరణం చేయాలని, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్ మండలంగా ఉంటే అందరికి సౌలభ్యంగా ఉంటుందని భావిస్తున్నారు. కాగా ఆత్మకూరుకు కేవలం 3కిలోమీటర్లలో ఉన్న వీర్లగుడిపాడు గ్రామం ప్రస్తుతం దూరంగా ఉన్న సంగం మండలంలో ఉంది. వారు మండలకేంద్రానికి వెళ్ళాలంటే ఆత్మకూరుమీదుగా 32కిలోమీటర్లదూరం ప్రయాణించి వెళ్ళడం అత్యంత అసౌకర్యంగా ఉంటోంది. ఆగ్రామస్థులు వ్యవసాయ, ఇతరత్రా వ్యాపారలావాదేవీలు ఆత్మకూరులోనే కొనసాగిస్తుంటారు. కానీ మండలకేంద్రానికి మాత్రం ఇబ్బందిపడుతూ వెళుతుంటారు. అందువలన వీర్లగుడిపాడు గ్రామాన్ని ఆత్మకూరు మండలంలో చేర్చితే ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఈమార్పుల గురించి మంత్రివర్గ ఉపసంఘ ప్రతినిధులు పరిశీలించాలని సర్వత్రా కోరుతున్నారు.




# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై అవగాహన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఇనమడుగు హెూమియోడిస్పెన్సరిలో సూపర్ జీఎస్టీ సూపర్ సెవింగ్ అవగాహనా కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలమేరకు గురువారం ఇనమడుగులోని హెూమియో డిస్పెన్సరీలో అవగాహనా కార్యక్రమాన్ని డాక్టర్ వి.కరుణాకర్ నిర్వహించారు. కేంద్రప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ 2.0 సంస్కరణలు గురించి ముఖ్యముగా ఆరోగ్యరంగంలో జరిగిన పన్ను మార్పులు గురించి ప్రజలకు వివరించారు. ఖరీదైన మందులపై పన్ను తగ్గించి పేద మధ్యతరగతి ప్రజలకు మేలు కలిగించిన కేంద్ర, కూటమి ప్రభుత్వాలక అభినందించాలని తెలియజెప్పారు. ఆయుర్వేద, హెూమియో మందులు, హెర్బల్ ఉత్పత్తులమీద శుంఖాలను 12శాతం నుండి 5శాతానికి తగ్గించడం అభినందనీయమని కొనియాడారు. డాక్టర్ కరుణాకర్, ఈ విధంగా వైద్యాన్ని అందరికి అందుబాటులోకి తేవడం, ఇన్సూరెన్స్ మీద కూడ తగ్గించడంద్వార ఇంకా సేవలను సులభతరము చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ముదివర్తి ఆయుర్వేద డాక్టర్ నలిని, ఇనమడుగు ఉప సర్పంచ్, వైద్యశాల సిబ్బంది కాంపౌండర్ బాషా, రామక్రిష్ణ, ప్రజలు, రోగులు ఇంకా పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ విద్య ఆరోగ్యంపై అవగాహన




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్, రూరల్ పరిధిలో గల వెంగళరావు నగర్ సెక్టారు లోని నేతాజీ నగర్ 1 అంగన్వాడీ కేంద్రం నందు ఉప్పు చక్కెర నూని తగ్గింపుపై, పోషణ విద్య ఆరోగ్యంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ఏ.రాజేశ్వరి మాట్లాడుతూ.. 8వ రాష్ట్రీయ పోషక మహెూత్సవాల కార్యక్రమాల్లో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు ఒక నెల రోజులపాటు అన్ని అంగన్వాడీ సెంటర్లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియ జేశారు. ప్రధానంగా ఉప్పు చక్కెర నూనె వినియోగం తగ్గించి ఆరోగ్యకరమైన ఆహారంని ప్రోత్సహించారు. అనంతరం ప్రధమ్ డిస్టిక్ కోఆర్డినేటర్ అశోకకుమారి మాట్లాడుతూ.. పిల్లలకు స్వేచ్ఛ ఆటలు పాటలు విద్య అభివృద్ధి గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రభావతి, మన్నూన్ బి, సంపూర్ణ, ఆయాలు రమీజా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ చదివిన వ్యక్తి సీఈఓనా సిగ్గుచేటు

**జామియా మసీదు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఊరుకునేది లేదు**

**వైసీపీ మేధావుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సమీర్ ఖాన్**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఇంటర్ చదివిన వ్యక్తి సీఈఓగా ఉండటం సిగ్గుచేటని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం అధికార ప్రతినిధి సమీర్ ఖాన్ విమర్శించారు. నెల్లూరు నగరంలోని జామియా మసీదుకు సంబంధించిన స్థలంలో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డుకి సంబంధించి వేలకోట్ల ఆస్తులు ఉంటే వాటిని రక్షించేందుకు 50 మంది మాత్రమే స్టాఫ్ ఉన్నారని స్వయంగా చైర్మన్ అబ్దుల్ అజీజ్ చెప్పారన్నారు. జామియా మజీద్‌కు సంబంధించిన పదముడున్నర ఎకరాల స్థలంలో ముస్లింలకు మంచి మసీద్, ఖబరిస్తాన్, మైనార్టీ విద్యార్థుల చదువులకు అబ్దుల్ కలాం పేరుతో ఇన్స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వందల కోట్ల ఆస్తిని దుర్వినియోగం చేయాలని చూస్తే ఈ అంశాన్ని ముస్లిం పర్సనల్ లా బోర్డు దృష్టికి తీసుకుపోతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నేతల సిద్ధిక్, మస్తాన్, కార్పొరేటర్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే రోల్ మోడల్‌గా నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజార్



- ముఖ్యమంత్రి చేతులమీదుగా నేడు అట్టహాసంగా ప్రారంభం
- ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- స్మార్ట్ స్ట్రీట్‌లో రూ.8.4 కోట్లతో 200 షాపులు మంజూరు
- తొలి విడతలో 30 కంటైనర్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధమైన 120 షాపులు
- 120 కంటైనర్ షాపులను క్షుణ్ణంగా పరిశీలించి మహిళా వ్యాపారులకు పలు సూచనలు చేసిన మంత్రి నారాయణ
- అత్యాధునిక టెక్నాలజీతో రూపుదిద్దుకున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్
- పీ4లో భాగంగా 120 మంది మహిళా వ్యాపారులకు ఒక్కొక్కరికి లక్ష వంతున ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి నారాయణ
- మంత్రికి ధన్యవాదాలు తెలిపిన స్మార్ట్ స్ట్రీట్ బజార్ మహిళా వ్యాపారులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** దేశంలోనే నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు పర్యటన సందర్భంగా రాష్ట్ర మంత్రి నారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. హెలిప్యాడ్ పరిశీలన, కార్యక్రమాల ఏర్పాట్లు తదితర అంశాలపై మంత్రి నారాయణ క్షుణ్ణంగా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా సీఎం ప్రోగ్రాం విజయవంతం చేసేందుకు మంత్రి నారాయణ ఏర్పాట్లు చేపట్టారు. తొలుత వెంకటాచలం మండలం ఈదగాలిలో కార్యక్రమం అనంతరం నెల్లూరులోని మైపాడు గేట్ సెంటర్లో స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రారంభోత్సవం సీఎం చేతుల మీదుగా ఉంటుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులకు మరోమారు సూచనలు చేశారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్‌లో ఏర్పాటు చేసిన 120 కంటైనర్ షాప్‌లను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళా వ్యాపారులతో మాట్లాడారు. సీఎంతో మహిళ వ్యాపారుల ఫోటో సెషన్కు సంబంధించిన ప్రదేశాన్ని సందర్శించారు. సీఎం చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు అన్నింటిని సాయంత్రం లోపల పూర్తి చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. తమ కల సాకారం చేస్తూ స్మార్ట్ స్ట్రీట్ బజార్ను ఏర్పాటు చేసిన మంత్రి నారాయణకు మహిళ వ్యాపారులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరులోని మైపాడు గేట్ సెంటర్ లో ప్రారంభోత్సవానికి స్మార్ట్ స్ట్రీట్ బజార్ ముస్తాబయిందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుందని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్‌లో 8.4 కోట్లతో 200 షాపులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే తొలివిడతలో 30 కంటైనర్లలో 120 షాపులు సిద్ధం చేశామని చెప్పారు. మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో తొలుతగా నెల్లూరు సిటీలో శుక్రవారం తేదీ సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్మార్ట్ స్ట్రీట్ బజార్లో 120 షాప్‌లు ప్రారంభమవు తున్నాయన్నారు. ఒక్కో షాపుకి నాలుగు లక్షలు ఖర్చు అవుతుండగా.. అందులో రెండులక్షల వ్యయాన్ని కార్పొరేషన్, మెప్మాలు భరిస్తాయని తెలిపారు. మిగిలిన రెండు లక్షల్లో కంటైనర్‌కి లక్షన్నర రూపాయలు, పెట్టుబడి సాయం కింద మరో 50వేలు కేవలం రూపాయి వడ్డీకే లోన్ ఇప్పించి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆ రెండు లక్షల్లో కూడా పి-4 పథకంలో భాగంగా 120మంది లబ్ధిదారుల్లో ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయలు నా సొంత నిధుల నుండి మొత్తం కోటీ 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం కింద అందచేస్తున్నానని మంత్రి తెలియజేశారు. నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ పై ప్రతిపక్షాలు ఎన్నో విమర్శలు చేశాయని, చేస్తున్నాయని తనదైన శైలిలో మంత్రి ఖండించారు. అన్నిటినీ తట్టుకుని స్మార్ట్ స్ట్రీట్‌ను విజయవంతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లామని చెప్పారు. దేశంలోనే ఈ స్మార్ట్ స్ట్రీట్‌ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్‌లో టెక్నాలజీదే పెద్ద పాత్ర అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఈ పోల్స్ కి సీసీ కెమెరాలున్నాయని, వైఫై సౌకర్యం ఉందన్నారు. ఏదైనా అనౌన్స్ మెంట్ చేయాలంటే దీనికే స్పీకర్స్ ఉన్నాయని తెలిపారు. లైటింగ్ పోల్స్ కూడా ఇవేనన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రతీదీ టెక్నాలజీ అప్డేటెడ్ అని చెప్పేందుకు గర్విస్తున్నానని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. వ్యాపారంలో మెళుకువలు నేర్పేందుకు మెప్మా మహిళలకు శిక్షణ కూడా ఇచ్చారన్నారు. చెన్నై బర్మా బజారుకు తీసుకెళ్లి వ్యాపారాలపై అవగాహన కూడా కల్పించామని తెలిపారు.

# వైసీపీ డిజిటల్ బుక్‌కు 42వేల ఫిర్యాదులు

## మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ కు ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 42 వేల ఫిర్యాదులు అందినాయని రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తుందని దీనిపై ఉద్యమంలా పోరాటం చేయాలంటూ పార్టీ ఆదేశాల మేరకు గ్రామస్థాయి సంతకాల సేకరణ అంశం పైన క్షేత్రస్థాయిలో సమావేశం జరిపారు. అనంతరం మాజీ మంత్రి కాకాణి మీడియాతో మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు చెప్పినట్టు విని వైకాపా కార్యకర్తలను ఇబ్బంది పెట్టే ప్రభుత్వ శాఖల అధికారులపై వైసీపీ ప్రభుత్వం రాగానే న్యాయపరమైన చర్యలు తీసుకుంటూ శిక్షిస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి ఆరోపించారు. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి గ్రామంలో జరిగిన కల్తీ మద్యం పైన భవిష్యత్తులో విచారణ చేస్తామని మాజీ మంత్రి అన్నారు. సొంత జిల్లాలో కల్తీ మద్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని మాజీ మంత్రి ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, మండల కో ఆప్షన్ సభ్యులు జమీల్, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఎంపిటిసి సభ్యులు షేక్ నవీద్ బాష, వైకాపా సర్పంచ్లు భక్తాని కనకయ్య, సుధాకర్, ప్రతాప్, పార్టీ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, గుడి ఉదయ్ భాస్కర్ రెడ్డి, విశ్వమోహన్ రెడ్డి, పోచారెడ్డి చెంగారెడ్డి, కట్టా సుబ్రహ్మణ్యం, షేక్ మస్తాన్, నెల్లూరు శివప్రసాద్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్వేపల్లికి ముఖ్యమంత్రి చంద్రబాబు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం సర్వేపల్లిలోని విశ్వ సముద్ర బయో ఇథనాల్ ఫ్యాక్టరీని నేడు (శుక్రవారం) సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అనంతరం సీఎం నందగోకులం స్కూల్, గోశాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్లను సీఎం కార్యక్రమాల కోఆర్డినేటర్ వెంకటేష్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ సమీక్షించారు. అధికారులు, కంపెనీ ప్రతినిధులతో ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేశారు. రూ.600 కోట్ల వ్యయంతో విశ్వ సముద్ర కంపెనీ బయో ఇథనాల్ పరిశ్రమను స్థాపించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యిమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తుండడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశ్రమలో స్థానికంగా పండే బియ్యపు నూకలను ముడిసరుకుగా ఉపయోగించి బయో ఇథనాల్ ఉత్పత్తి చేయనున్నట్లు సమాచారం.

# 47వ డివిజన్లో చాయ్ విత్ జనసైనిక్




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 47వ డివిజన్, గుప్తా పార్క్ ఆపోజిట్ లైన్ రిషితా కేఫ్ వద్ద కార్పొరేషన్ లిమిట్ లోని జనసేన కార్యకర్తలు, నాయకులు కలిసే విధంగా జిల్లా పర్యవేక్షకులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌తో సూచనలతో సాగుతున్న చాయ్ విత్ జనసైనిక్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్(జిల్లా ప్రధాన కార్యదర్శి), శ్రీపతి రాము(రూరల్ నాయకులు), డివిజన్ నాయకులు శ్రీమంతుల కిషోర్, హరిబాబు, లాయర్ శరత్, ప్రశాంత్రామ్, శ్రీహర్ష, పవన్, ముని, రాజశేఖర్, మసూద్, అలీ, బద్రి,రామోజీ, ఆదిత్య, నూతన్, వంశీ, సునీల్, వంశీ, హేమంత్, ఆది, గోపి, మణి, ప్రసాద్, సైఫు, జగదీష్, అహ్మద్, తరుణ్, మహేష్, లోకేష్, హేమంత్, రాకేష్, షఫీ, సోహెల్, ప్రమోద్, ప్రశాంత్, కిషోర్, బన్నీ, ముని శేఖర్, శివ, రామ్ కృష్ణ, మోహన్, డానీ తదితరులు పాల్గొన్నారు.

# డీసీపీగా రఘునాథరావు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం ఇన్చార్జి డిప్యూటీ సిటీ ప్లానర్‌గా సిహెచ్ రఘునాథరావును నియమిస్తూ కమిషనర్ వైఓ నందన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఉన్న రఘునాథరావుకు డిప్యూటీ సిటీ ప్లానర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.